# సురేఖ

చల్లా శ్రీనివాస్



కరీంనగర్ బస్టాండ్!

ప్రయాణీకులతో ఏదో జాతర జరుగుతున్నట్లుగా ఉంది.

కొందరు హడావుడిగా బస్సులకోసం పరిగెడుతుంటే— మరికొందరు బస్టాండ్‌లో కొత్తగా అమర్చిన టి.వి.లలో పాటలు చూస్తున్నారు. బస్సులు ఐదేళ్ళకొకసారి వచ్చే శాసనసభ్యుల్లా వస్తున్నాయి అప్పుడొకటి... అప్పుడొకటి. ఎవరో ఒకావిడ ఒక ముసలావిడపై పడి తన గోడు చెప్పుకొంటూ కర్ణోకఠోరంగా ఏడుస్తోంది. మిగతా ప్రయాణీకులు తమాషా జరిగినట్లు చూస్తున్నారు వారిద్దరిని. బస్టాండ్‌లో ఉన్న కూల్ డ్రింక్‌షాప్ దగ్గర కూల్‌డ్రింక్ త్రాగుతూ ఇద్దరు కుర్రాళ్ళు అక్కడే బల్లపై కూర్చున్న ఒకమ్మాయి కళ్ళల్లో పడేందుకు తెగ తాపత్రయపడుతున్నారు. ఎండాకాలం కావటం వల్ల ఎండ మండిపోతోంది నా మనసులా...

నేను అసహనంగా వాచీ చూశాను. పన్నెండున్నర! అప్పటికి నేను బస్ కోసం ఎదురుచూడబట్టి గంటకుపైగా అయ్యింది. ముఖానికి పట్టిన చెమటను తుడుచుకుంటూ కనపడని ప్రభుత్వాన్ని, కనిపిస్తున్న కంట్రోలర్‌ని మనసులోనే తిట్టుకొంటున్నాను. అప్పు వొచ్చింది 'గోదావరిఖని'కి వెళ్ళాల్సిన బస్సు. ప్రయాణీకుల్లో ఒక్కసారిగా చలనం వచ్చింది. 'హమ్మయ్య' అని ఊపిరి పీల్చుకొని త్వరత్వరగా బస్‌వైపు పరిగెత్తాను. అప్పటికే కొందరు కిటికీలో నుంచీ రుమాళ్ళు, సంచులు వేసి సీట్లు ఆక్రమించుకొంటున్నారు. నేనెలాగో అందరిని తోసుకుంటూ బస్‌లోకి ఎక్కాను. కిటికీ పక్కనే సీటు దొరికింది. అంతా గోలగా ఉంది. బస్‌లో పొయ్యిపెట్టినట్లు ఉక్కపోస్తుంది. బస్‌లో సీటు కోసం ఇద్దరు ఆడవాళ్ళు తిట్టుకుంటూ సిగలు పట్టుకొంటున్నారు. బండబూతులు తిట్టుకొంటున్నారు. బస్‌చూస్తే ఇంక అరగంట వరకు కదిలేట్లులేదు

ఇహలాభం లేదని నా పక్కతనికి 'ఇప్పుడేవస్తా'నని చెప్పి బస్ దిగాను. శరీరానికి కాస్త గాలి తగిలింది. అక్కడే ఉన్న పళ్లరసం కొట్టుకెళ్ళి ఒకగ్లాస్ పళ్లరసం తీసుకొని తాగడం మొదలెట్టాను. చల్లని రసం గొంతులోకి దిగగానే ప్రాణం లేచొచ్చినట్లయ్యింది. రసం తాగుతూ బస్టాండ్ అంతా ఒకసారి పరికించి చూస్తున్నాను. అప్పుడు కనిపించింది. 'సురేఖ'. కాసేపు పోల్చుకోలేకపోయాను. 'ఆవిడేనా? కదా?' అని ఒకటి రెండు నిముషాలు పరీక్షగా చూశాను.

నాకు కొద్దిదూరంలో చేతిలో పాలిథిన్ కవర్‌తో నిల్చుని ఉంది. మనిషికాస్త బక్కపడింది. కళలేని ఆమె ముఖంలో ఏదో నిర్లిప్తత... నిరాశ... ఖాళీగ్లాసు అక్కడే బల్లపైపెట్టి షాపతనికి డబ్బులిచ్చి త్వరత్వరగా సురేఖ దగ్గరికొచ్చాను. ఆమె నన్ను గుర్తుపట్టలేదు. నేనే పరిచయం చేసుకొన్నాను. కనీసం ఆమె నవ్వనుకూడా లేదు. 'ఏం చేస్తున్నార'ని ప్రశ్నించింది. చెప్పాను. 'పెళ్ళయ్యిందా?' అని అడిగింది. చెప్పాను'ఇంకాలేదని'. 'ఎక్కడుంటున్నావ్?' ఏదో అడగాలి కాబట్టే అడిగింది. 'హైదరాబాద్‌లో డిగ్రీ ఫైనలియర్ చేస్తున్నాను. ననుండి కరీంనగర్‌కు వచ్చాను. ఇంటికెళ్తున్నాను' అన్నాను ఆమెనే పరీక్షగా చూస్తూ

చక్కని శరీరంతో, మామూలు కాటన్ చీరతో

ఉంది. మెడలో తాళి కనిపించింది. శరీరానికి ఒదులుగా ఉన్న జాకెట్ ఆమె అనారోగ్యానికి సాక్ష్యంగా ఉంది. మనిషి పేలవంగా ఉంది. నేను అప్పుడే జూస్ తాగినా, సురేఖతో మాట్లడటం కోసం 'కూల్ డ్రింక్' ఆఫర్ చేశాను. తీసుకొంది... చేతిలో చల్లని కూల్ డ్రింక్ సీసా! మనసులో మాత్రం ఎన్నో ఆలోచనలు వేడిగా... నా మనసులో ఇప్పుడు మా ఊరికి వెళ్ళాలన్న ఆలోచనగాని, బస్ బయలుదేరుతుందన్న ధ్యాసగాని లేదు. సురేఖని చూడగానే బొమ్మలా తయారయ్యాను. ఆమెను ఏవేవో ప్రశ్నించాలని, ఇలా ఎందుకయ్యిందో, దీనికి కారణమెవ్వరో... తెలుసుకోవాలని ఆత్రంగా ఉంది. మనసులోని ప్రశ్నలు మాత్రం నోరుదాటి బయటికి రావటంలేదు. మా మధ్యఉన్న కాస్తంత పరిచయం, చనువు చివరికి నా నోరు తెరిపించింది.

"సురేఖ! ఎలా ఉన్నావ్" ఇప్పుడు అడగాల్సిన ప్రశ్నకాదని తెలిసిన ఏదో మాట్లాడాలనే నా మనసు పలికిన మాటలవి.

నావైపు ఒకసారి తేరిపార చూసింది. కూల్ డ్రింక్ సీసాను చూస్తూ

'బాగానే ఉన్నాను, ప్రస్తుతం ఇక్కడే ఉంటున్నాం" అంది.

"మీ వారు..." వాక్యం పూర్తిచేయలేకపోయాను.

"ఇక్కడే ఒక ప్రయివేట్ కంపెనీలో జాబ్ చేస్తున్నారు" అంది.

కాలం బరువుగా సాగుతుంది మా మధ్య.

"సారీ! నేను వెళ్ళాలి. మా అక్కను బస్ ఎక్కించాను. వెళ్ళిపోదామనుకొనేసరికి నువ్వు పలకరించావ్." అని నా జవాబుకోసం ఎదురుచూడకుండానే ముందుకు కదిలింది. ఆమెకు నాతో మాట్లాడటం ఇష్టం లేదనుకొన్నాను.

'ఒకప్పుడు ఉన్న సరేఖకు ఇప్పటి సురేఖకు ఎంతతేడ. అప్పటి సురేఖలో ఉత్సాహం... అందం.... ఆకర్షణ... పరవళ్ళుతొక్కె గోదావరిలా!... ఇప్పుడు ఆమెలో ఆమెకే తెలియని ఏదో నిరుత్సాహం... నిర్లిప్తత.... నిరాశ... గంభీరంగా, స్తబ్దంగా ఉన్న సముద్రంలా! ఇందుకు కారణం 'ఆమె'నని నామనసు గట్టిగా అరుస్తుంది. వేడిగా నిట్టూర్పు విడిచి మళ్లీ బస్సుకోసం ఎదురుచూడటం మొదలెట్టాను. ఈసారి నేను ప్రభుత్వాన్ని, కండ్రక్టర్‌ని తిట్టకుండానే బస్ వచ్చింది. జనం పలుచగా ఉండటం వల్ల కిటికీ పక్కనే సీటు దొరికింది. కాసేపటికి బస్ బయలుదేరింది. నా ఆలోచనలు కూడా గతాన్ని వెతుక్కుంటూ బయలుదేరాయి.

★ ★ ★ ★ ★ ★

సురేఖ!

ఆమె కాలేజికి ఒక ఆకర్షణ! అందం!!... ఉత్సాహం!... ఉత్తేజం!!... సురేఖ కాలేజికి వచ్చిందంటే చాలు కాలేజి ఒళ్ళు విరుచుకొని నిద్రలేస్తుంది హఠాత్తుగా. లెక్చరర్లలో, స్టూడెంట్స్‌లో ఒక నూతనోత్సాహం వస్తుంది. అంతటి అందం ఆమెది. అందానికి తగ్గ అణకువ. అణకువకు తగ్గ వివేకం. అన్నిటికి మించి ఫస్ట్‌క్లాస్ స్టూడెంట్. ఆమె చదువు ఆమె అందానికి ఒక ఆభరణంలా ఉండేది. అందుకే సురేఖ అంటే ఇటు లెక్చరర్లలోనూ, అటూ స్టూడెంట్స్‌కు క్రేజ్.

పదవతరగతి ఫస్ట్‌క్లాస్‌లో పాసైన సురేఖ కావాలని ఇంటర్‌లో ఆర్ట్స్ గ్రూప్‌లో చేరడం నాతోపాటు అందరిని ఆశ్చర్యపరిచింది. కాని రెండు సంవత్సరాలలో ఆ 'ఆశ్చర్యం' ఇంకా 'ఆశ్చర్యం' అయి కూర్చుంది.

సురేఖ ఇంటర్‌లో జిల్లా ఫస్ట్ వచ్చింది. నేనూ, నా మిత్రులు తప్పినప్పటికీ సురేఖ జిల్లా ఫస్ట్ వచ్చినందుక ఆనందించిన వాడిలో మొదటి వాణ్ణి నేను. అందుక కారణం సురేఖ అంటే అదోరకమైన అభిమానం. అభిమానం అనేకంటే ప్రేమ అంటేనే నా మనసు కుదుట పడుతుందేమో. అలా అని నేనెప్పుడు ఆమెకు నా ప్రేమ విషయం చెప్పలేదు. ఒక మిత్రునిగానే మసలేవాణ్ణి.

మరుసటిరోజు ఆమె వివరాలు ఫోటోతో సహా పేపర్లో పడింది. కలెక్టర్ కావాలనే ఆమె ఆశయం నాలో ఏదో తెలియని విచిత్రమైన అనుభూతిని కలిగించింది. ఆమె వివరాలు చదివిన మానాన్న.

"చూడరా ఈ పిల్ల. జిల్లాలోనే ఫస్ట్ వచ్చింది. నిజంగా రాజయ్య (రాజయ్య అంటే సురేఖ తండ్రి) ఎంత అదృష్టవంతుడో. నువ్వు ఉన్నావ్ ఎందుకు తిండిదండగ. ఆడపిల్ల అలా చదువుతుంటే నువ్వేమో ... ఛీ. సిగ్గులేదునీకు" అంటూ తిడుతుంటే నేను మౌనంగా ఉన్నాను. ఆ రోజంతా మా ఊర్లో సురేఖ గురించే అందరు మాట్లాడుతున్నారు. నేను గర్వంగా ఫీలయ్యాను. ఆరోజు నాకు నిద్రపట్టలేదు ఎందుకో మరునాడు టైప్ ఇన్‌స్టిట్యూట్‌లో కలిసిన సురేఖకు శుభాకాంక్షలు అందజేశాను. ఆమె నా కళ్ళల్లోకి చూస్తూ 'థ్యాంక్యూ' అంటూంటే ఆమె కళ్ళల్లో మెరుపు. మొత్తానికి 'గోదావరిఖని'లో ఒకవారం పాటు అదో సెన్సేషనల్ న్యూస్ అయ్యింది. నెలరోజుల తర్వాత

సురేఖ కరీంనగర్‌లో డిగ్రీ జాయినయ్యింది. ఆ తర్వాత సురేఖను నేను చూడలేదు. నాకలలో మాత్రమే ప్రత్యక్షమయ్యేది. అలా... అలా... ఒక సంవత్సరం గడిచింది. ఈలోపు నేను ఇంటర్ పాసై హైదారాబాద్‌లో డిగ్రీలో జాయినయ్యాను. దానితో నా దినచర్యే మారిపోయింది. సిటీలైఫ్‌లో పడిపోయాను. అయినప్పటికి సురేఖ అప్పుడప్పుడు నా కలల తలుపులు తట్టకమానలేదు. సురేఖ ఏదో ఒకరోజు కలెక్టర్ అయి తీరుతుందని అందరికీ నమ్మకం ఉండేది. చూస్తుండగానే నేను డిగ్రీ సెకండ్ ఇయర్‌లోకి వచ్చాను. అక్కడ సురేఖ డిగ్రీ ఫైనల్‌కు వచ్చిఉంటుందని అనుకొన్నాను.

★ ★ ★ ★ ★ ★

ఆరోజు ఆదివారం!

హాస్టల్‌లో నేను నా మిత్రులు కలిసి సిన్సాపాటిగా మాట్లాడుతున్నాం. సుధాకర్ గత రాత్రి చూసిన సినిమా తాలుకూ డైలాగులతో మా బుర్రతింటున్నాడు. ఇంతలో నా రూంమేట్ శ్రీధర్ తన మిత్రులతో కలిసి, వచ్చాడు. వాళ్ళందరిది 'కరీంనగర్' అని చెప్పాడు కరీంనగర్ అనగానే నాకు హఠాత్తుగా సురేఖ గుర్తొచ్చింది. శ్రీధర్‌ది కూడా కరీంనగరే. కాని గత మూడు సంవత్సరాలుగా హైదరాబాద్‌లోనే ఉంటున్నాడు. శ్రీధర్ తన మిత్రులను మా అందరికి పరిచయం చేశాడు. మా చర్చల్లో వాళ్ళు కూడా పాలు పంచుకొన్నారు.

రాజీవ్‌గాంధీ హత్య, కొత్తగా విడుదలయిన చిరంజీవి సినిమా, రజనీష్ శృంగార జీవితం, మార్లిన్‌మన్రో, టీ.వి.లో వచ్చిన సామంతా ఫాక్స్‌లు మా చర్చల్లో సాగిపోతున్నారు.

కొద్దిసేపటికి టాపిక్ కరీంనగర్ వైపు మళ్లింది.

"రేయ్ శ్రీధర్ ఈ మధ్య మన కరీంనగర్‌లో సెన్సేషనల్ న్యూస్ ఏమిటో తెలుసా? ద్రేట్ సురేఖ" అన్నాడు శ్రీధర్ ఫ్రెండ్.


"సురేఖ గురించి చెబితే వాడు ఈ క్షణమే కరీంనగర్‌కు వచ్చేస్తాడురా. దాని గురించి ఏం చెప్పకు" అన్నాడు శ్రీధర్ ఇంకో ఫ్రెండ్.

"చెప్పండ్రా సురేఖ ఎవరు కొత్తపిట్టనా" అన్నాడు శ్రీధర్ ఉత్సాహంగా. శ్రీధర్‌కు కాస్త అమ్మాయిల పిచ్చిఎక్కువ.

వాళ్ళు ఉత్సాహంగా చెప్పుకు పోతున్నారు. నా మెదడు మొద్దు పోతున్న ఫీలింగ్. అంటే... సురేఖ....

మొన్నీ మధ్య పండగకు ఇంటికెళ్లినప్పుడు నా ప్రాణస్నేహితుడు అశోక్ చెప్పిన మాటలు గుర్తుకొచ్చాయి.

"శీను. నీకో విషయం చెప్పాలిరా! నీ ఆరాధ్యదేవత సురేఖ ఇప్పుడు కరీంనగర్‌లో ఓ పేరున్న వేశ్య. కరీంనగర్‌లో యువకులందరు సురేఖ గురించే మాట్లాడుతున్నారు. ఐదువందల రూపాయలిస్తే చాలట. నేను మొదట నమ్మలేదు కరీంనగర్‌లో నా ఫ్రెండ్ చెబితే. కాని వాడు నా ముందే సురేఖను బైక్‌పై ఎక్కించుకొని వాడి రూంకు తీసుకెళ్ళాడు. వాడే గాక కరీంనగర్‌లో నా మిత్రులు చాలా మంది చెప్పారు.




సాధువు

ఆఫీసర్? "నేను ఎంత తిట్టినా నన్నే మంచోడివి, అంటావేమయ్యా?"
గుమస్తా గుర్నాధం: "మీరే నయం! సాదాసీదా తిట్లతో సరిపెట్టుకుంటారు. ఇంటో నా భార్య తిట్లతో, పగ సాధింపులతో కాల్చుకుని— నల్చుకుని తింటాది సార్!!"

యు.చిట్టిబాబు,కొత్తగూడెం

కాలరీస్

ఐయామ్ సారీరా నీకీ విషయం చెప్పొద్దనుకున్నా. కానీ ఈ విషయం ఎప్పటికైనా తెలిసేదేకదా అని చెబుతున్నాను."

ముఖ్యంగా సురేఖ డబ్బుకోసం ఈ పనిచేస్తుందట. సురేఖను నేనూ చూశానుగా. చలా ఫ్యాషన్‌గా తయారయింది. ఫ్యాషన్స్‌కు అవసరమైన డబ్బుకోసం, లైఫ్‌ను ఎంజాయ్ చేయాలనే ఉద్దేశ్యంతో ఈ పని చేస్తోంది. ముఖ్యంగా ఆమె ఉంటున్న హాస్టల్ వాతావరణం ఆమెను ఈ విధంగా మార్చి ఉంటుంది. ఇప్పుడు సురేఖ మునుపటిలా లేదు. మొత్తం మారిపోయింది. డబ్బు ఆమె కళ్లను పూర్తిగా కప్పివేసింది. డిగ్రీ సెకండియర్ కూడా అతికష్టం మీద ప్రమోట్ అయ్యిందట. ఈ విషయం వాళ్ళ నాన్నకు తెలిసింది. అబార్షన్ కూడా అయ్యిందట. ఇహ లాభం లేదని సురేఖ అమ్మా నాన్నలు పెళ్ళి సంబంధాలు చూస్తున్నారు" అని చెప్పినపుడు నా గుండె కొట్టుకోవడం ఆగినంత పనయ్యింది. వాడి మాటలు నమ్మబుద్ధి కాలేదు. కాని నా ప్రాణస్నేహితుడు అశోక్. వాడికి నా విషయాలన్నీ తెలుసు.

"హలో! శ్రీను ఏంటీ అదోలా అయిపోయావు" అంటూ నా మిత్రుడు అనేసరికి ఈలోకంలోకి వచ్చాను.

"చెప్పడం మరిచా. సురేఖది మీ ఊరే. అబ్బా. ఏం ఫిగరు. మొన్నమేం సినిమాకు తీసికెళ్ళాం. సినిమాహాల్లో ...." శ్రీధర్ మిత్రుడు ఏమేమో చెబుతున్నాడు.

నా మనసులో ఏదో తెలియని ఆవేశం... ఆవేదన... నా మనసును ఆకట్టుకున్న స'రేఖ'ను వాళ్లు వక్రరేఖగా చిత్రీకరిస్తుంటే నా గుండెల్లో ఏదో తెలియని బాధ.

★ ★ ★ ★ ★ ★

సురేఖ ఎందుకిలా అయ్యింది. డబ్బు, పాశ్చాత్య వ్యామోహంలో పడి లైఫ్ ఎంజాయ్‌మెంట్ కోసం ఇలా తన భవిష్యత్తును ఎందుకు నాశనం చేసుకొంది. ఊరుకు పేరు తెచ్చేవిధంగా కలెక్టర్ కావాల్సిన సురేఖ ఇలా ఒక వ్యభిచారిణిగా మారుతుందని నేను కలలో కూడా ఊహించలేదు. అద్భుతమైన ఆమె మేధాసంపత్తిని ఇలా ఊహల్లో తిరగే జీవితం కోసం వృధా చేసుకుందంటే నమ్మబుద్ధి కావడంలేదు. మంచి ఫ్యూచర్ ఉన్న జీవితాన్ని అర్థంపర్థంలేని వ్యామోహంలో పడి ఇలా చివరికి ఒక సామన్య గృహిణిలా....?

సామాన్య గృహిణిలా కూడా కాకుండా ఇలా... ఒక అచేతనురాలిలా జీవితాన్ని గడుపుతోంది. దీనికంతటికి కారణం 'ఆమె'. అవును. అందరి ఆడపిల్లల్లాగే ఆమె కూడా జీవితాన్ని రంగుల్లో ఊహించుకొంది. డిగ్రీలోకి రాగానే జీవితం తనకు తెలిసినట్లుగా ఫీలయిపోయి, ఆమెకు తెలియకుండానే ఒక వ్యభిచారిణిలా తయారయ్యింది. ప్రేమలో మోసపోయిన సురేఖలు, జీవితాన్ని సినిమాల్లోలాగా ఊహించుకొనే సురేఖలు, చివరికి ఏమీ చేయలేక తమ జీవితాన్ని బలిచేసుకొనే సురేఖలు ఎందరో ఉన్నారు ఈలోకంలో. అలాంటి వాళ్లలో తెలిసీ తన జీవితాన్ని తానే నాశనం చేసుకొన్న ఒక అమ్మాయి ఈ సురేఖ.

నా ఆలోచనలు ఒక గమ్యానికి చేరుకొన్నాయి. బస్సుకూడా గమ్యాన్ని చేరుకున్నట్లు హారన్ మ్రోగింది. ఇప్పుడు నా మనసులో ఎలాంటి ఆలోచనలు లేవు.

# మీ మనసు తెలుసుకోండి

A feature by Limca Book of World Record Holder

డా|| వి. నగేష్

అతడి పేరు శ్రీధర్. అతడో విచిత్రమైన వ్యాధితో బాధపడుతున్నాడు. వాళ్ళయింటి ప్రక్కన వుండే ఓ వ్యక్తి చనిపోయాడు. ఆ వూరు వదలివెళిపోతూ అతడి భార్య సామాన్లన్నీ అమ్మేసింది. ఆ సామాన్లలో కొన్నిటిని శ్రీధర్ తల్లి కొన్నది. ఆ సామాన్లు కొన్నవాటి నుండీ అతడిని ఓ వింత భయం పట్టుకుని పీడించసాగింది. చనిపో యిన వ్యక్తికి సంబంధించిన వస్తువులు తమ ఇంట్లో వున్నాయి కాబట్టి తామూ అతడి లాగానే చనిపోతానన్న భయం అతడిని పట్టిపీడించసాగింది. ఈ భయం రోజు రోజుకి పెరిగి పెద్దదయి అతడికి నిద్ర, మనశ్శాంతి లేకుండా చేసింది. అతడు ఎవ్వరితోనూ మాట్లాడేవాడు కాదు! ఏక్షణంలోనైనా తాను చనిపోవచ్చునని నిరంతరం భావించేవాడు.

ఇటువంటి మానసిక సమస్యలు చాలా తరచుగా వస్తూ వుంటాయి. ఉదాహణకు టైఫాయిడ్ వచ్చి ఎవరైనా చనిపోతే కొందరు తాము కూడా టైఫాయిడ్ వచ్చినపుడు చనిపోతామనుకుంటారు. ఇలాంటి అపోహ చాలామందికి వుంటుంది. ఇలాంటి మానసిక వ్యాధి వచ్చినవారు అనవసరంగా దానికి ఏదో ఒక కారణం వుందనుకుంటారు. మానసిక వ్యాధుల్లో దాదాపు 25 శాతం ఇలాంటివే! తక్కిన 75 శాతం వ్యాధుల్లో బయటికి కారణాలేవీ కని పించవు. ఇవి ఎక్కువ శాతం శరీరంలో జరిగే మార్పులవల్ల వస్తాయి. మన మెదడులో జరిగే రసాయనిక మార్పులవల్ల ముందుగా ఒక చిన్న అనుమానంగా ప్రారంభమైన ఈ సమస్య రానురాను పెరిగి పెద్దదైపోతుంది. ఈ జబ్బు ముందు మామూలుగానే వున్నా రాను రాను పెరిగి(బ్లడ్‌ప్రెజర్, తత్ఫలితంగా చికాకు) శారీరక వ్యాధులకు దారితీయను. మానసిక వ్యాధివల్ల బాగున్న మనిషి కూడా పూర్తిగా పతనమైపోతాడు.

ఈ కేసులో ఈ విధమైన అనుమానం అబ్బాయికి వచ్చిందిగానీ ఇలాంటి అనుమానం ఎక్కువగా స్త్రీలకు వస్తుంది. చాలామంది మానసిక రోగులకు ఏ సమస్యలూ వుండవన్న విషయం గ్రహించాలి. ప్రతి మానసిక రోగి వెనుకా సమస్యలూ, కష్టాలూ వుంటాయని వాటి కోసం వెతకడం అనవసరం. ముఖ్యంగా ఈ మానసిక వ్యాధి మనిషిని 'డిప్రెషన్'కి గురిచేస్తుంది. ఆ వస్తువు యజమాని ఏదో కారణం వల్ల చనిపోతే ఆ వస్తువు తనదైనప్పుడు తాను కూడా చనిపోతానన్న భావన అర్థంలేనిది.

లాజికల్‌గా ఆలోచిస్తే ఈ అనవసరమైన భయాలకు మనకు చాలా ఆశ్చర్యం కలుగు తుంది. 'డిప్రెషన్'కి లోనైనవారు లాజికల్‌గా ఆలోచించలేరు. వారిలో ఆలోచన వుండదు. ఆవేశం ఎక్కువగా వుంటుంది. ఏది కావాలనుకున్నా వారు క్షణాల్లో కావాలని కోరుకుంటారు. లేనిపోని ఆలోచనలతో సతమతమవుతారు. నిద్ర సరిగా పట్టదు. దేనిపైనా ఏకాగ్రత వుండదు. వింత వింత ఆలోచనలు వస్తూ వుంటాయి. ఇవీ వీరికి ఉత్పన్నమయ్యే సమస్యలు.

ఇలాంటి వారిని హిప్నటైజ్ చేసి మెల్లగా వారి మనసు నుండి ఏ కారణం చేత వారలా అయ్యారో కనుక్కుంటే హిప్నటిస్ట్ పని చాలా సులువవు తుంది. కొద్దిగా 'ఏంటీ డిప్రెసెంట్స్' కూడా వాడాల్సి వుంటుంది. ఇటువంటి పేషెంట్స్‌తో హిప్నటిస్ట్ రాపోట్ (సన్నిహిత సంబంధం) ఏర్పరచుకోవాలి. రెండు నుంచి మూడు వారాలదాకా వీరిని హిప్నటైజ్ చేస్తే వారికి తగిన 'పాజిటివ్ సజెషన్స్ హిప్నోథెరపీ ద్వారానో లేదా సైకో థెరపీ ద్వారానో ఇస్తే వారు మామూలు మనుషులవుతారు. వీరికి 'సెల్ఫ్ హిప్నాటిజం' కూడా నేర్పితే వారు పూర్తిగా మామూలు మనుషులైపోయి మళ్ళీ జీవితంలో ఏనాడూ అటువంటి పిచ్చిపిచ్చి ఆలోచనలు మనసులోకి రాకుండా హాయిగా జీవించగలరు. 'నాకేమీ జరగదు! అనవసరమైన భయాలునన్నేమీ చేయలేవు' అన్న దృఢవిశ్వాసం ఏర్పడి తన జీవితాన్ని చక్కగా మలచుకో గలరు.

డా|| వి. నగేష్ హిప్నటిస్ట్
403, ఫోర్త్‌ఫ్లోర్, ఐశ్వర్య బిల్డింగ్స్
ఎం.జి. రోడ్, సికింద్రాబాద్

## టులెట్

టులెట్ అని వున్న ఇంట్లోకి వెళ్ళి ఇంటావిడని అడిగాడు ఆనంద్

"ఏమండి వెనుక పోర్షన్ అద్దెకిస్తానంటున్నారు. మీముందు పోర్షన్ ఇవ్వరా"

"ఇవ్వను. అక్కడ మావారు పర్కుషాపు పెట్టారు" సమాధానం ఇచ్చింది తాపీగా.

— పి. పాండరి

